

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

మంగళవారం, 27 జూలై 2024 విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 78 | పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# వైసీపీ పాలనలో.. భూకబ్జాలే..!



## ❖ 1వ తేదీ నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ❖మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**మంగళగిరి-సూర్య వాస్తవం**

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా గ్రీవెన్స్ కు వచ్చే ప్రజా వినతులపై సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తోన్నామని.. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నాయకులు మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, శ్రీరాం చిన్నబాబులతో నిర్వహించిన గ్రీవెన్స్ అనంతరం ఆయన మీడియాతో మాట్లారు. 1వ తేదీ నుండి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోన్నామని.. గత ఐదేళ్ల పాలనలో జరిగిన భూ దోపిడీలు, ఆన్ లైన్ ట్యాంపరింగ్ లు, రికార్డుల తారుమారులాంటి సమస్యలను గ్రామాల్లోకి వచ్చే అధికారులకు ప్రజలు తెలియజేయాలని. గ్రామాల్లోనే సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నిస్తారని తెలిపారు. వీఆర్వో నుండి కలెక్టర్ వరకు అధికారులందరూ గ్రామాల్లోనే ఉండి బాధితుల నుండి విన్నపాలు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలన్నారు. రాబోయే ఐదేళ్లలో రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించి మంచి పేరు తెచ్చుకునేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



ఎన్నికలకు ముందు మదనపల్లిలో తమ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు ఆక్రమించి అక్రమంగా ఇళ్లు కట్టారని.. అక్కడికి వెళ్లి అడిగితే చంపుతామని బెదిరించడంతో.. అన్నమయ్య జిల్లా రాయచోటి జేసికి ఫిర్యాదు చేశామని.. తరువాత మదనపల్లి సబ్ కలెక్టర్ కు స్పందనలో అర్జీ ఇచ్చామని.. ఈ భూ ఆక్రమణపై విచారించి భూమిని కబ్జా చేసిన వారిపై, కబ్జాకు సహకరించిన తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్వేటి నగరం మజరా సుద్దగుంట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ జి. మురళీ నేడు గ్రీవెన్స్ లో వాపోయాడు.

- పశ్చిమగోదావరి జిల్లా విప్పారు గ్రామానికి చెందిన గుడి మెట్ల కోటయ్య కు చెందిన వ్యవసాయ భూమి ని దేవాదాయ శాఖ బ్లాక్ లో పెట్టడంతో రిజిస్టర్

- మిగతా 2లో..



## 90 శాతం ప్రజలకు ప్రయోజనకరం

◆ కులగణనపై రాహుల్

◆ రాజ్యాంగ రక్షణకు అది అవసరం

◆ప్రజలందరికీ సంపద పంపిణీ జరగాలి

◆ రిజర్వేషన్లపై పరిమితి సరికాదు

**లక్నో-సూర్య వాస్తవం:** రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కులగణన చేపట్టాల్సిన అవసరం ఉన్నదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. కులగణన తన లక్ష్యమని, అందుకోసం రాజకీయ మూల్యాన్ని చెల్లించేందుకు సైతం సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో శనివారం .

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

### - రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా.పి.నారాయణ



**తిరుపతి, సూర్య వాస్తవం:** తిరుపతి నగరపాలక సంస్థ, తుడా ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రాదాన్యతా క్రమంలో పూర్తి చేయాలని, ఎక్కడా నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా.పీ. నారాయణ అధికారులకు సూచించారు. తిరుపతి నగరపాలక సంస్థ, తుడాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై తుడా సమావేశం మందిరంలో సోమవారం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్ మౌర్య తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, చేపట్టనున్న పనులు, నిధుల పెండింగ్ తదితర అంశాలపైన, తుడా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై తుడా ఇంచార్జ్ వి సి. వెంకట నారాయణ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి నారాయణ కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. మనం అందరూ కూడా అభివృద్ధి

- మిగతా 2లో..

## బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలకు చంద్రబాబుకు ఆహ్వానం



**హైదరాబాద్ - -సూర్య వాస్తవం:** నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హెూటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని సినీ ఇండస్ట్రీ తరపున ఆహ్వానించిన తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హానరబుల్ సెక్రటరీ టి. ప్రసన్నకుమార్, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హానరబుల్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, నిర్మాత కె. ఎల్. నారాయణ, నిర్మాత జెమినీ కిరణ్, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, అలంకార్ ప్రసాద్, రాజా యాదవ్. నారా చంద్రబాబు నాయుడు ఈ ఆహ్వానానికి సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఇండస్ట్రీ సమస్యలను, విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

## పర్యావరణ హితమైన వినాయక విగ్రహాలనే వాడండి

### - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి నగరం-సూర్య వాస్తవం:** పర్యావరణహితమైన వినాయక విగ్రహాలను ప్రజలు వినియోగించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. సోమవారం ఉదయం వినాయక నిమజ్జన ఏర్పాట్లను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, పోలీసు, నగరపాలక సంస్థ అధికారులు, తిరుపతి వినాయక నిమజ్జన మహోత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు. నిమజ్జనం జరిగే కుంటకు తెలుగు గంగ నీటి ట్రయల్ రన్ ను నిర్వహించారు. కుంటను పూర్తిస్థాయిలో నీటిని నింపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా వినాయక సాగర్ కు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన

- మిగతా 2లో..



## పర్యావరణ హితమైన
# వినాయక విగ్రహాలనే వాడండి

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశించారు. వినాయక విగ్రహాలను సాగర్ కు తీసుకొచ్చే వాహనాలను వరుస క్రమంలో అనుమతించాలని ఆయన పోలీసులకు సూచించారు. మండపాల వద్ద తగిన భద్రత కల్పించాలని అన్నారు. అలాగే మండపాల నిర్వాహకులు నిర్దిష్ఠ సమయంలో విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని ఆయన కోరారు. వినాయక మహోత్సవ కమిటీ సూచన మేరకు క్రేన్స్ ఏర్పాటు చేయడంతోపాటు విగ్రహాల తరలింపులో వాహనాలు పాడైతే ట్రాఫిక్ జామ్ కాకుండా టోయింగ్ వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వినాయక సాగర్ ప్రధానద్వారం , పరిసర ప్రాంతాలను వినాయకుని ప్రతిమలు ప్రతిభింబిచేలా సీరియల్ లైట్స్‌తో సుందరంగా అలంకరిం చాలని ఆయన సూచించారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పక్కగా చేసేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని అన్నారు. మూడు రోజులు ముందుగానే కుంటను నీటితో నింపుతామని అన్నారు. మరుగుదొడ్లు కావాలని ప్రజలు అడిగారని, ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. సాగర్ లో ఉన్న చిన్న, చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సాగర్ చుట్టు పక్కల అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు బాగా చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని వినాయక చవితి వేడుకలు విజయవంతం చేయాలని అన్నారు. ప్రజలందరూ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలు వినియోగించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, నరేంద్ర, డిఎస్పీలు వెంకటనారాయణ, రామకృష్ణ, సిఐ రామ్ కిషోర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తిరుపతి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, భానుప్రకాష్ రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, వూకా విజయ్ కుమార్, గుండాల గోపినాథ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

(మొదటిపేజీ తరువాయి)

బాట పట్టాలని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని మున్సిపాలిటీ ల కమిషషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష లు నిర్వహించానని అన్నారు. ఇక నుండి ముఖ్యమైన మున్సిపాలిటీల్లో ప్రత్యక్షంగా పాల్గొని ఏమి జరుగుతోంది, అభివృద్ధి ఎలా చేయాలనే అంశాలపై సమీక్షించనున్నానని అన్నారు. నిధుల కొరత ఉందని అనుభవం ఉన్న ముఖ్యమంత్రి కేంద్రం నుండి నిధులు తెచ్చేందుకు అన్ని ప్రయత్నలు చేస్తున్నారని అన్నారు. త్వరలోనే నిధులు వస్తాయని అన్నారు. వచ్చిన నిధులను చక్కగా ప్లాన్ చేసుకుని ప్రాధాన్యత క్రమంలో ప్రజా అభివృద్ధి పనులకు వెచ్చించాలని అన్నారు. మున్సిపాలిటీ లోని అన్ని విభాగాల అధికారులు చేయాల్సిన అభివృద్ధి పనులపై ప్లాన్ చేసుకోవాలని అన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ టిడిఆర్ బాండ్ల దుర్వినియోగం జరిగిందన్నారు. నగరంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని, శెట్టిపల్లి భూముల సమస్యను పరిష్కరించాలని, భూగర్భ డ్రైనేజి వ్యవస్థను పునరిద్ధరించాలని, ఆటోనగర్ అభివృద్ధి చేయాలని, నగరంలో ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ తుడా ద్వారా నిధులు దుర్వినియోగం జరిగిందని విచారణ చేపట్టాలని కోరారు. పార్కుల నిర్వహణ పెంచాలని, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. నిధుల దుర్వినియోగం పై విచారణకు ఆదేశించామని, అభివృద్ధి పనులకు నిధులు ఇస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

## లొంగిపోయిన 25 మంది మావోయిస్టులు

**బీజాపూర్ - సూర్య వాస్తవం:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 25 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు సోమవారం తెలిపారు. వీరిలో ఐదుగురు మావోయిస్టులపై మొత్తం రూ. 28 లక్షల రివార్డు ఉందని అన్నారు. గంగ్లూర్, భైరామ్‌గఢ్ ప్రాంతాల్లో వీరు యాక్టివ్‌గా ఉండేవారని, వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు తెలిపారు. శంబటి మడ్కం (23), జ్యోతి పునెం (27) ఇద్దరు మహిళలతో పాటు మహేష్ తేలంలు మావోయిస్టు కంపెనీ నెం.2లో యాక్టివ్‌గా ఉండేవారని.. వీరి ఒక్కొక్కరిపై రూ. 8 లక్షల రివార్డు ఉందని అన్నారు. విష్ణు కార్తమ్ అలియాస్ మోనూ (29), జయదేవ్ పొడియమ్ (18)ల ఒక్కొక్కరిపై రూ. 3 లక్షలు, లక్ష రూపాయల రివార్డు ఉన్నట్లు తెలిపారు. గుడ్డు కకేమ్ (20), సుద్రు పూణెం (32)లపై చెరో రూ. 10,000 చొప్పున రివార్డు ఉందని అన్నారు. శంబటి మడ్కం 2012 నుండి మావోయిస్టు ఉద్యమంలో చురుగ్గా ఉన్నారని, 2020లో 17 మంది భద్రతా బలగాలు ప్రాణాలు కోల్పోయిన సుక్మాలోని మిన్పా మెరుపుదాడిలో కీలక పాత్ర పోషించారు. 2021లో బీజాపూర్‌లోని తెకలగూడెంలో 22 మంది భద్రతా బలగాలు మరణించిన దాడిలోనూ ఆమె పాత్ర ఉన్నట్లు బీజాపూర్ సూపరింటెండెంట్ తెలిపారు.

# వైసీపీ పాలనలో భూ కబ్జాలే

(మొదటిపేజీ తరువాయి)

కాకపోవడంలేదని సమస్యను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకురాగా సంబంధిత ఎండోమెంట్ కమిషనర్ కు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.



- పంచాయతీరాజ్ డిపార్ట్ మెంట్ కు 31 సర్వీస్ ల ద్వారా ఓ బ్యాంకు ఖాతాకు వచ్చిన వందల కోట్ల నిధులు అలాగే బ్యాంకులో ఉన్నాయని. దాన్ని పీడీ ఖాతాకు మళ్లించి గ్రామాలో అభివృద్ధి పనులకు ఆ డబ్బులను వినియోగించాలని గుంటూరుకు చెందిన ఒక వ్యక్తి నేడు గ్రీవెన్స్ లో నేతలకు వినతిని అందించాడు
- తన పేరు భీ. రూపశ్రీ అని తాను చదువుకోవడానికి ఎగ్జామ్ రాశానని తనకు అందులో 8,239 ర్యాంక్ వచ్చిందని తనకు సిద్ధార్థ కాలేజీలో సీటు వచ్చిందని.. కాలేజీ వారు సీటుకోసం రూ. 80.000 వేలు ఫీజు అడుగుతున్నారని.. తన తండ్రి డ్రైవర్ గా పనిచేస్తోన్నాడని.. అంత డబ్బు కట్టలేక తనను చదువు ఆగిపోమని చెప్పాడని.. తనకు చదువుకోవాలని ఉందని.. తాను శారీరక అంగవైకల్యం కలిగి ఉన్నాని.. తన చదువుకు సాయం చేయాలని మంత్రి మందు ఆమె వాపోయారు. వెంటనే మంత్రి ఆమెకు రూ. 20,000 ఆర్థిక సాయం చేశారు.
- గిద్దలూరుకు చెందిన ఓ వృద్ధుడు తన భూ సమస్యపై మంత్రికి మొరపెట్టుకోగా.. మంత్రి వెంటనే స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి ఫోన్ చేసి సమస్యను వివరించారు. బాధితుడి సమస్యను తెలియపరిచి సమస్యను పరిష్కరించాలని కోరారు.
- అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాసాపేట గ్రామంలోని తన భూమి అన్యాక్రాంతం అయ్యిందని.. దానిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలంటూ పట్టణంలోని పాత రాయచోటికి చెందిన షేక్ సయ్యద్ బాష మంత్రికి విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన మంత్రి భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని బాషకు హామీ ఇచ్చారు.
- గత 20 సంవత్సరాలుగా సంఘమిత్రలుగా పనిచేస్తోన్న తమని.. కింది స్థాయిలో నాయకులు తొలగించేందుకు ప్రయత్నిస్తోన్నారని.. వైసీపీ పార్టీకి అనుకూలంగా ఉన్నవారిని అలాగే ఉంచి తమను తొలగించేందుకు యత్నిస్తోన్నారని.. కుప్పం నియోజకవర్గం గుదుపల్లె మండలానికి చెందిన సంఘమిత్రలు నేడు మంగళగిరి గ్రీవెన్స్ లో నేతల ముందు వాపోయారు. తమను తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని దయచేసి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు వాపోయారు.
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జి.ఎస్ఎల్ మెడికల్ కాలేజీలో ఎమ్ డి జనరల్ మెడిసిన్ చదివిన తన కూతురు దొమ్మేటి తేజశ్రీకి గత ప్రభుత్వంలో ఫీజు రియంబర్స్ మెంట్ రాలేదని.. తన కూతురు చదువుకోసం అప్పులు చేయాల్సిన వచ్చిందని.. తనకు ఎటువంటి స్థిరాస్తులు లేవని దయ ఉంచి తన కూతురుకు రావాల్సిన ఫీజురియంబర్స్ మెంట్ వచ్చేలా చూడాలని తేజశ్రీ తండ్రి రామోహనరావు నేడు గ్రీవెన్స్ లో వాపోయాడు.
- 2013 లో రిటైర్ మెంట్ అయిన తనకు రావాల్సిన సెటిల్ మెంట్ బకాయిలు.. ఇంక్రిమెంట్ బకాయిలు తనకు ఇంకా ఇవ్వలేదని... కాకినాడ డిపోకు వెళ్లి మేనేజర్ ను ఎన్ని సార్లు అడిగినా పట్టించుకోవడంలేదని.. దయ చేసి తనకు రవాల్సిన బకాయిలను ఇప్పించాలని రాజమండ్రికి చెందిన సూర్యచంద్రరావు మంత్రి ముందు వాపోయాడు.
- పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం గాదెవారిపాలెం గ్రామానికి చెందిన గాదె సూర్యనారాయణ విజ్ఞప్తి చేస్తూ.. తాను టీడీపీకోసం పనిచేస్తోన్నానని తనను వైసీపీలోకి మారమంటే మారకపోవడంతో.. తనకు రావాల్సిన వర్క్ బిల్లులు అడ్డుకోవడమే కాకుండా.. తనపై అక్రమ కేసులు పెట్టి వేధించారని.. తన భూమిలో అక్రమంగా మట్టిని తవ్వేశారని.. తన భూమిలో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోని.. తనకు రావాల్సిన బిల్లుల డబ్బులను ఇప్పించవలసిందిగా సూర్యనారాయణ నేడు గ్రీవెన్స్ లో వేడుకున్నాడు.

# 90 శాతం ప్రజలకు ప్రయోజనకరం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో ఆయన ప్రసంగిస్తూ కులగణన ద్వారా దేశ జనాభాలో 90 శాతం మందికి దక్కాల్సిన ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. జనాభాలో అత్యధికులు ఈ ప్రయోజనాలు పొందలేకపోతే రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, కాపాడడం సాధ్యం కాదని చెప్పారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 సంవత్సరాలు అయినప్పటికీ దేశ జనాభాలో 90 శాతం మంది అట్టడుగునే ఉన్నారని, కార్పొరేట్ ప్రపంచం, మీడియా, న్యాయ వ్యవస్థలో వారి ప్రాతినిధ్యం చాలా స్వల్పంగా ఉండడం లేదా అసలు లేకపోవడం జరుగుతోందని రాహుల్ వివరించారు. కులగణన కాంగ్రెస్‌కు కీలకమైన విధాన నిర్మాణాన్ని అందిస్తుందని ఆయన చెప్పారు. దేశంలో సామాజిక-ఆర్థిక, సంస్థాగత సర్వే చేపట్టాలని కూడా తాను కోరుకుంటున్నానని అన్నారు. సంపద కేవలం ఐదు లేక పది శాతం మందికే పంపిణీ కాకూడదని, దానిని ప్రజలందరికీ పంచాలని, అదే తన విజన్ అని తెలిపారు. దళితులు, వెనుకబడిన తరగతులు, ఆదివాసీలకు సమాన భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉన్నదని నొక్కి చెప్పారు. అప్పుడే దేశ వ్యవహారాల్లో వారి గొంతుక వినిపిస్తుందని, దాని వనరులపై పెత్తనం వస్తుందని అన్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉన్నదని రాహుల్ సూచించారు. వాహనంలోని ఇంజిన్‌లో ఉండే సిలిండర్లను ఆయన ఉదాహరణగా చూపారు. 'ఒక్కటి కాకుండా మొత్తం పది ఇంజిన్లు పనిచే యాలని నేను కోరుకుంటాను' అని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లపై యాభై శాతం పరిమితిని విధించడం తనకు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. జనాభాలో దామాషా, శాతం ఆధారంగా ప్రాతినిధ్యం, భాగస్వామ్యం ఉండాలని అభిప్రాయపడ్డారు. లేటరల్ ఎంట్రీ ద్వారా రిజర్వేషన్లను ఎత్తేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రాహుల్ ఆరోపించారు

## మోడీ సర్కార్ సంచలన నిర్ణయం..
# లడఖ్‌లో మరో ఐదు జిల్లాలు

**ఢిల్లీ సూర్య వాస్తవం:** కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్ లో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేస్తూ కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రభుత్వ సేవలను ఇంటి వద్దే పొందే అవకాశం లభిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు లడఖ్ సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. అయితే, లడఖ్ వాసులు తమకు రాష్ట్ర హోదా కావాలని డిమాండ్ చేస్తుండగా.. కేంద్రం మాత్రం మరో ఐదు జిల్లాలను ఏర్పాటు చేయడం గమనార్హం. కొత్త జిల్లాల పేర్లను కూడా అమిత్ షా ప్రకటించారు. అవి.. 1.జాంస్కర్, 2.ద్రాస్, 3.షామ్, 4.నుబ్రా, 5.ఛాంగ్ థాంగ్.. ఈ ఐదు కొత్త జిల్లాలతో లడఖ్ లో మొత్తం జిల్లాల సంఖ్య ఏడుకు చేరిందని తెలిపారు. అభివృద్ధి వైపు లడఖ్ చేస్తున్న ప్రయాణంలో కొత్త జిల్లాల ఏర్పాటు నిర్ణయం మరో ముందడుగు అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. లడఖ్ వాసులకు ఆయన అభినందనలు తెలియజేశారు.



### నేడే పత్తికొండలో పెద్దమ్మవ్వ

## 14వ వార్షికోత్సవ సంబరాలు



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** పత్తికొండ పట్టణంలోని గుత్తి రోడ్డు, ఉప్పర వీధి కట్ట దగ్గర ఉన్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ 14వ వార్షికోత్సవ ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ నిర్వాహకులు ఉప్పర భాస్కర్, యు.రవి, యు.వెంకటేశ్వర్లు, యు.నరసింహమూర్తి, యు.నరసింహులు, యు.బండల వీరేష్, యు.నాగేష్ తెలిపారు. ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ... శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ వార్షికోత్సవం సందర్భంగా నేడు మంగళవారం ఉదయం గణపతి పూజ, పంచామృత అభిషేకం మరియు అర్చనలు వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 27వ తేదీ పెద్దమ్మ వార్షికోత్సవం భక్తుల నడుమ ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కావున భక్తులు శ్రీ పెద్దమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సేవా మూర్తి మదర్ థెరిస్సా పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు 200 బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎర్రగుంట్ల డిజైర్ సబ్ ఇన్స్పెక్టర్ పోలీసు జీఆర్పీ జే. రవిచంద్ర మాట్లాడుతూ మహోన్నతమైన సేవా మూర్తి పుట్టినరోజు నాడు ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషమని అలాగే సేవ చేస్తున్నవారు ప్రతి ఒక్కరు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆదరణ సంస్థ గౌరవాధ్యక్షులు చిప్పగిరి ప్రసాద్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అన్న నినాదంతో సేవ చేసిన వ్యక్తి మదర్ థెరిస్సా అని అన్నారు. ఆదరణ సంస్థ అధ్యక్షులు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు మదర్ థెరిస్సా పుట్టినరోజు వేడుకలు మరియు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తమకు ఈ అవకాశం ఇచ్చిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ ఆనంద్ బాబుకి ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారులు సి.వి. సురేంద్ర బాబు, ఉపాధ్యక్షుడు అమరావతి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కొండ మాధవ, సభ్యులు సుధాకర్ రెడ్డి, కోట నరసింహారెడ్డి, వీరభద్రారెడ్డి, కుమారస్వామి, సునీల్, సాయి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానం అధ్యక్షుడుగా కొవ్వూరు రమేష్ రెడ్డి



**ప్రొద్దుటూరు- సూర్య వాస్తవం:** కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణ సమీపంలో పెన్నానది తీరం లోని శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం కమిటీ నూతన అధ్యక్షుడిగా కొవ్వూరు రమేష్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం సర్వ సభ్య సమావేశంలో అధ్యక్షులు గా వున్న నామ రమేష్ బాబు అనారోగ్యం కారణంగా వారు అధ్యక్ష పదివికి రాజీనామా చేశారు. అందుకు గాను కమిటీ వారు అందరూ సమిష్టి నిర్ణయంతో కొవ్వూరు రమేష్ రెడ్డి ని అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది. కొవ్వూరు రమేష్ రెడ్డి అధ్యక్షులు, శ్రీరాం వెంకట నారాయణ ఉపాధ్యక్షులు, నటకల సతీష్ కుమార్ కార్యదర్శి , బచ్చు నంద కిషోర్ సంయుక్త కార్యదర్శి, నిచ్చెనమెట్ల సుధీర్ కుమార్ సంయుక్త కార్యదర్శి, టంగుటూరు వినోద్ కుమార్ కోశాధికారి గా ఎన్నుకున్నారు. పైన తెలిపిన సభ్యులందరూ గౌరవ అధ్యక్షులుగా నామా రమేష్ బాబు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ కాలపరిమితి 3 సంవత్సరములు ఉంటుందని శ్రీ స్వామి అయ్యప్ప సేవా సంఘం కార్యదర్శి నటకల సతీష్ కుమార్ తెలిపారు.

# కొనలేం... తినలేం...

- కొండెక్కిన కూరగాయల ధరలు
- శ్రావణమాసం కారణంగా పెరిగిన శాకాహారులు
- దోచుకుంటున్న వ్యాపారులు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** శ్రావణమాసం కారణంగా ఎక్కువ మంది ప్రజలు మాంసాహారం వీడి శాకాహారం తీసుకుంటున్నారు. ఈ కారణంగా కూరగాయల ధరలు కొండెక్కాయి. దీంతో ప్రజలు ఏమి కొనాలి.. ఏమి తినాలి.. అనే ఆలోచనలో పడే విధంగా కూరగాయల ధరలు మండిపోవడంతో పేద, మధ్య తరగతి వారి జేబులకు చిల్లు పడ్డట్లయింది.. కూరగాయల అంగడికి పోతే ఒక్క టమోటా తప్ప మిగిలిన కూరగాయల ధరలు దాదాపు రూ.60 నుంచి రూ.80లకు పలుకుతుండే పరిస్థితి ఏర్పడింది. ఆకుకూర కొనాలన్నా కట్ట దాదాపు రూ.20 వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. శ్రావణమాసం కారణంగా ధరలు పెంచే క్రమంలో కూరగాయల వ్యాపారస్తులు చేతివాటం చూపుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. పేద మధ్య తరగతి కుటుంబాలు కూరగాయల దుకాణాల దగ్గరికి వెళ్తే గతంలో రూ.100లకు ఓ కుటుంబానికి సరిపడే కూరగాయలు వచ్చేవి. ప్రస్తుతం రూ.100 కాగితం విలువ లేకుండానే పోయింది కూరగాయల దుకాణాల వద్ద.. ఎందుకు ఇంత ధరలు పెరిగాయని దుకాణదారులను అడిగితే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలు చెబుతున్నారు. ఏమి కొనాలన్నా ఇబ్బందికరంగా మారిందని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. వ్యాపారులు కొరత కారణంగా ధరలు పెరిగాయని వినియోగదారులకు చెప్పి చేతులు దులుపుకునే పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా కూరగాయల ధరలు అందరికి అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు వేడుకుంటున్నారు.

### నంద్యాల జిల్లా సీనియర్

## చదరంగం జట్ల ఎంపిక పోటీలు





**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో సీనియర్ ఓపెన్,బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, క్రీడా భారతి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, క్రీడాభారతి కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్ మాట్లాడుతూ చదరంగం క్రీడ విద్యార్థులలో గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం, ఓటమి చెందాక తిరిగి గెలవాలనే పట్టుదల పెంచే క్రీడా అన్నారు. నిమ్మకాయల సుధాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. సోమేశుల నాగరాజు మాట్లాడుతూ నిరంతర సాధన ద్వారా చదరంగంలో మెలకువలను, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఆంధ్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి ,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఓపెన్ మరియు బాలికల జిల్లా చదరంగం జట్టు ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ పోటీలలో నంద్యాల జిల్లా వివిధ పాఠశాలల నుండి 200 క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు .డాక్టర్ రవి కృష్ణ, నిమ్మకాయల సుధాకర్ చెస్ బోర్డుపై పావులు కదిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు.

## వీళ్ళకు బదిలీలు ఎందుకు లేవు

**కడప సూర్య వాస్తవం ఆగస్టు 26:** 200 మంది ఉద్యోగులకు 20 ఏళ్లుగా బదిలీలు లేవు. వీళ్లంతా ఒకే చోట ఒకే సంస్థలో పనిచేస్తారు. వివరాల్లోకెళితే కడప కార్పొరేషన్ లో పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్, ఎస్టాబ్లిష్మెంట్ విభాగాల్లో ఉద్యోగుల బదిలీ చేపట్టకపోవడం గమనార్హం. కొన్ని విభాగాల్లో ఉద్యోగం పొందిన నాటి నుండి కూడ అనేక మార్లు పదోన్నతులు పొంది 20 సంవత్సరాలుగా ఎటువంటి స్థాన చలనం లేకుండా తిష్ట వేసుకుని పాతుకుపోయారనే చెప్పాలి. వర్కర్స్ ను మినహాయిస్తే దాదాపుగా అన్ని విభాగాల్లో 200 మందికి పైగా ఉద్యోగులు బదిలీ లేకపోవడం అంటే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చట్టాలు కార్పొరేషన్ ఉద్యోగులకు వర్తించవా అలాగైతే ట్రెజరీ ద్వారా జీతాలు తీసుకునే ప్రతి ఉద్యోగి ఐదు సంవత్సరాలకు ఒకసారి బదిలీ కావాల్సిందేనని చట్టం చెబుతోంది. మరి మున్సిపల్ కార్పొరేషన్లో పై ఉద్యోగులంతా కూడా ట్రెజరీ ద్వారానే జీతాలు తీసుకుంటున్నారు. మున్సిపాలిటీ నుండి మున్సిపాలిటీ ఉద్యోగులకు బదిలీలు చేపడుతున్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 17 మున్సిపల్ కార్పొరేషన్లు ఉండగా మున్సిపల్ కార్పొరేషన్ల నుండి మున్సిపల్ కార్పొరేషన్లకు ఉద్యోగులను బదిలీ ఎందుకు చేయకూడదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, రెవిన్యూ, మెడికల్, రక్షణ, న్యాయ విభాగాలతో కూడిన అన్ని ప్రభుత్వ విభాగాల్లో సైతం ఐదు సంవత్సరాలకు ఒకసారి సాధారణ బదిలీలు జరిగినట్టే మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా బదిలీలు జరగాల్సి ఉంది. గతంలో కూడా వీరి యొక్క బదిలీల గురించి ఏమాత్రం పట్టించుకోని అధికారులు. గత ప్రభుత్వం కూడా ఈ అంశంపై దృష్టి సారించలేదనే చెప్పాలి. ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న బదిలీలైన వీరికి వర్తిస్తాయా లేదా అన్న అంశం తెలియాల్సి ఉంది. ఈ సమస్యకు స్పష్టి పలకాలంటే కడప కార్పొరేషన్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సి ఉంది.

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య



**సిద్దవటం-సూర్యవాస్తవం:** ప్రియుడితో కలిసి భర్తను భార్య హతమార్చిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దవటం మండలంలోని లింగంపల్లికి చెందిన గంగయ్య సంధ్యకు కొన్నేళ్ల క్రితం వివాహమైంది. లింగంపల్లి గ్రామానికి చెందిన గాజుల గంగయ్య (45) లింగంపల్లి పంపు హౌస్ లో ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో విధులు ముగించుకుని ఆగష్టు 22వ తేదిన భర్త గంగయ్య ఇంటికి రాగా ప్రియుడు బాలరాజుతో భార్య సంధ్య కలిసి ఇంట్లో ఉండడంతో చూసిన గంగయ్య భార్యను మందలించాడు. అదే రోజు నుంచి గాజుల గంగయ్య కనిపించకుండా పోయాడు. కక్ష్య పెంచుకున్న భార్య ప్రియుడితో కలిసి గంగయ్యను హతమార్చింది. ఈ మేరకు మృతదేహాన్ని రాయచోటి ఘాట్ రోడ్ లో పడేశారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు గంగయ్య ఆచూకి కోసం గాలింపు చర్యల్లో భాగంగా పూర్తిగా పురుగులు పడిన గంగయ్య మృతదేహాన్ని గుర్తించారు. ప్రియుడు బాలరాజు ప్రేమలో పడి భర్త గంగయ్యను భార్య సంధ్య హతమార్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు సిద్ధవటం పోలీసులు ప్రియుడు, ప్రియురాలు సంధ్య ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసుల విచారణలో ప్రియుడు, ప్రియురాలు పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## బురద జల్లే వ్యాఖ్యలు సరికాదు




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పై బురద జల్లే వ్యాఖ్యలు సరికాదని మాజీ సర్పంచ్ నంద్యాల శివ నాగిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిప్పర్లతో ఇసుకను తరలిస్తున్నారని వరదరాజుల రెడ్డి పై బురద చల్లడం బంగారు రెడ్డికి సరికాదన్నారు. గ్రామ కమిటీకి సంబందించి గ్రామం తరుపున మట్టిని తామి తోలుకుంటున్నామని,పార్కు డెవలప్మెంట్ గుంతలు పూడ్చుడానికి మేము మట్టిని తోలుతున్నామని, గ్రామ అభివృద్ధి కోసం కమిటీ నిర్ణయంతో మేము గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఎన్.వి.ఆర్.ఆర్ అనగా నిమ్మకాయల వెంకట రమణా రెడ్డి అని, ఎన్.వి.ఆర్.ఆర్ ఉన్నంత మాత్రాన వరదరాజుల రెడ్డివే టిప్పర్లు అనడం సరికాదన్నారు. వైసీపీ ప్రభుత్వం లో రైస్ అనే పేరుతో ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇసుకను తరలించారని విమర్శించారు వరదరాజుల రెడ్డి, వారి కుటుంబీకులు అవినీతిని ప్రోత్సహించరని తెలిపారు. బంగారు రెడ్డి దందా ప్రొద్దుటూరు ప్రజలందరికీ తెలుసని, అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని వివరించారు. బంగారు రెడ్డి అలా మాట్లాడడం సరి కాదని, ప్రమాణాలు చేయడం వారికి అలవాటుగా మారిందని విమర్శించారు.

## నిరుద్యోగ యువత సమస్యలపై కూటమి ప్రభుత్వం చర్చించాలి

### పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న




**రాయచోటి - సూర్య వాస్తవం:** ఈ నెల 28వ తేదీన జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల సమస్యల పైన వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టుల పై నూతన కూటమి ప్రభుత్వం చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న విజ్ఞప్తి చేశారు.రాయచోటి పట్టణంలోని పిడియస్ యు సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామ సచివాలయ పోస్టు వార్డ్ వాలంటీర్లల పోస్టు తప్ప ఎన్నికల సమయంలో కానిస్టేబుల్ డిఎస్సి అరకొర పోస్టులు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందని మండిపడ్డారు.అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగుల బతుకులు మారుతాయి నోటిఫికేషన్లు,ఉద్యోగాలు వస్తాయని ఆశతో కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజారిటీతో ప్రధానంగా నిరుద్యోగ యువత ఓట్లు వేశారన్నారు. అవునా నిరుద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని అదేవిధంగా డీఎస్సీ పరీక్ష ఆన్ లైన్ లో కాకుండా ఆఫ్ లైన్ లో నిర్వహించాలని వెంటనే మంత్రివర్గం సమావేశంలో చేసి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు అన్నమయ్య జిల్లా నాయకులు ఆనంద్, నరేష్, ఖాజావలి, రామచంద్ర, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** రూ.12 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టి, పట్టణ, గ్రామాల్లో అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే షాజహాన్ భాష స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా అన్నారు.సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. రాష్ట్రానికి రాజధాని లేదని, క్యాపిటల్ సిటీ ఎక్కడ అంటే ఆకాశంవైపు చూపాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మదనపల్లి మున్సిపాలిటీకి చెందిన రూ.20 కోట్లు జనరల్ ఫండ్స్ ప్రభుత్వం ఖజానా జీరో అకౌంటుకు చేరాయని ఆరోపించారు. పారిశుధ్య విభాగంలో వున్న సిబ్బందిని తొలగించడం జరిగిందని గుర్తు చేశారు.ఇలాంటి పరిస్థితిలో చంద్రబాబుపైన విశ్వాసంతో 164 సీట్లు ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రజలదేనన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే వ్యక్తి చంద్రబాబు నాయుడని కితాబునిచ్చారు.

మదనపల్లి నియోజక వర్గంలో సరైన మురుగునీటి వ్యవస్థ లేని కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఈ పరిస్థితుల్లో కాలువలు రోడ్లు నిర్మాణానికిగాను 12 కోట్ల రూపాయలతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గోకులంలో 25 షెడ్లు అర్హులైన వారికీ ఇచ్చి న్యాయం చేస్తామన్నారు.జిల్లా కలెక్టర్ దృష్టికి మరిన్ని అదనంగా వచ్చేలా మాట్లాడుతానన్నారు. మదనపల్లె మున్సిపాలిటీలో గోతులు మయమైన రోడ్లు,పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో పాటు రోడ్లు విస్తరణ చేసి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. వర్షం కురిస్తే నీరు వెళ్లలేని పరిస్థితి చాలా ప్రదేశాల్లో నెలకొన్నదని, ఈ నేపథ్యంలో గతంలో కురిసిన వర్షానికి కోమటివానిచెరువు నిండి గండి పడే పరిస్థితి ఉంటే అప్పటికప్పుడు చెరువులో వ్యర్థాలు తొలగించడం మొరవ ద్వారా వెళ్లే పరిస్థితి పునరుద్దరణ చేయడం జరిగిందన్నారు. చెరువులో బోటింగ్,చెరువు చుట్టూ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు చేయడంతోపాటు రామ్ నగర్ పార్క్ అభివృద్ధిని విస్మరించారన్నారు. నియోజక వర్గంలోని ప్రజలు నేరుగా తనను కలసి వారి సమస్యలు చెప్పడం జరుగుతొందని వారి సమస్యలు పరిష్కారంతో పాటు నియోజక వర్గం అభివృద్ధి ఏకైక అజెండాగా పనిచేస్తున్నట్లు చెప్పారు.పార్టీని గెలిపించిన వారికి పెద్దపీట వేయడంతోపాటు వారు ఎమీ అడిగిన చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు షంషీర్,జేసీబీ వేణు, జేసీబీ మధుసూదన్ రెడ్డితో, లతీఫ్, బాలు, మంజు,పూలకుంట్ల హరిబాబుతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని గాయపడ్డ కూలీ మృతి



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** ఆటో డీకుని గాయపడిన కడప వాసి మృతి చెందినట్లు మదనపల్లె టూ టౌన్ ఏఎస్ఐ రమణ తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు.. కడప చిన్న చౌకుకు చెందిన డి. శివ(45) బ్రతుకుతెరువు కోసం తన భార్య ఇంద్ర, తల్లి సరస్వతి, ఇద్దరు పిల్లలతో కలిసి బ్రతుకుతెరువు కోసం మదనపల్లిలోని చంద్ర కాలనీకి వచ్చి స్థిరపడ్డాడు. ఏడాదికాలంగా స్థానిక భవన నిర్మాణం పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 22 రాత్రి 10 గంటల సమయంలో కూలి పనులకు వెళ్లి చంద్రకాలనీకి వస్తుండగా, కాలనీ వద్ద ఆటో ఢీకొని శివ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు బాధితున్ని చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని ఆరోగ్యం మరింత విషమించడంతో కుటుంబీకులు అతని వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి తీసుకు వెళ్లగా అక్కడ సోమవారం సాయంత్రం శివ మృతి చెందాడు. ఘటనపై ఆటో డ్రైవర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు.

## అనాధ వృద్ధురాలికి నూతన వస్త్రాలు అందించిన సిడిపిఓ



**చిలమత్తూరు ఆగస్టు 26. (సూర్య వాస్తవం)**

కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని చిలమత్తూరు మండలం కోడికొండ చెక్పోస్ట్ లో ఉన్న ఓ అనాధ వృద్ధురాలికి నూతన వస్త్రాల అందించి మానవత్వాన్ని చాటుకున్న సిడిపిఓ రెడ్డి రమణమ్మ, ఈ సందర్భంగా నా అనేవారు లేక కొడికొండకి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ప్లాస్టిక్ పేపర్ తో ఓ గుడారం ఏర్పాటు చేసుకుని అక్కడే జీవనం సాగిస్తుంది. ఈమె యొక్క దీన పరిస్థితిని ఆరహదారిపై సిడిపిఓ వెళ్లే సమయంలో ఆమె దీనగాథ ను తెలుసుకొని అంతో ఇంతో సహాయం చేస్తూ ఆమెకు మనోధైర్యం ఇస్తుండేది.ఈ నేపథ్యంలో కృష్ణాష్టమి పర్వదినాన్ని స్మరించుకొని సోమవారం సిడిపిఓ రెడ్డి రమణమ్మ అనాధ వృద్ధురాలి వద్దకు వెళ్లి పండ్లు పలాలు నూతన వస్త్రాలు అందించారు. ఓ అనాధ వృద్ధురాలికి సహాయ సహకారాలు అందిస్తున్న సిడిపిఓ రెడ్డి రమణమ్మకు పలువురు అభినందిస్తున్నారు.

## ఆస్తి విషయమై ఇరు వర్గాల ఘర్షణ



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** ఆస్తి విషయమై ఇరు వర్గాలు ఘర్షణపడ్డ సంఘటన సోమవారం సాయంత్రం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితులు తాలూకా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చికిల బైలు పంచాయతీ, బార్ల పల్లెకు చెందిన ఎస్. రవణమ్మ, రెడ్డమ్మలకు వారి పినతండ్రి తో ఆస్తి విషయమై గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమములో పంట సాగు చేయడానికి వెళ్ళిన రవణమ్మ, రెడ్డెమ్మ ల ను కోర్టులో భూమి కేసు తెగేవరకు సాగు చేయడానికి వీలు లేదని పద్మావతి, సరస్వతి, సివి రమణలు అడ్డుకున్నారన్నారు. పొలం వద్దే ఇరు వర్గాలు గొడవ పడడంతో మాట తిరిగి కర్రలతో ఒకరిపై మరొకరు దాడి చేసుకుని కొట్టుకున్నారు. ఈ గొడవలు ఇరు వర్గాలు గాయపడి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చేరి చికిత్సలు పొందుతున్నారు. ఇరు వర్గాల ఫిర్యాదు పై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ట్రాక్టర్ ఢీకొని యువకులకు తీవ్ర గాయాలు





**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం :** ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడినట్లు తాలూకా సిఐ కళ వెంకటరమణ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మదనపల్లె మండలం, బొమ్మనచెరువు పంచాయితీ, కోడగుండ్లపల్లెకు చెందిన శ్రీకాంత్ 22, శ్రీనివాసులు 22 లు ద్విచక్ర వాహనంలో సోమవారం ఉదయం మదనపల్లి కు బయలుదేరారు. స్కూటర్ మార్గమధ్యంలోనే బొమ్మన చెరువు క్రాసు వద్దకు రాగానే కట్టుబావి గొల్లపల్లి నుంచి మదనపల్లి కు వస్తున్న ట్రాక్టర్ యువకుల బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించారు. అనంతరం ఇద్దరి యువకులకు కాళ్లు విరిగి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కుటుంబీకులు డాక్టర్ల సలహా మేరకు ఇద్దరిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



### రామగిరి రోడ్డును పరిశీలించిన
## గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి రూరల్(సూర్య వాస్తవం):** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పామిడి మండలం రామగిరి గ్రామానికి మరియు ప్రధాన రహదారి మధ్య ఉన్న వంతెన కూలిపోవడం జరిగింది. ఈ వంతెనను యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ పరిశీలించి మరమ్మత్తు కార్యక్రమాలు చేపడతామని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పామిడి మండల పట్టణ టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి రూరల్(సూర్య వాస్తవం):** కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గారు పామిడి పట్టణం నందు కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక కొత్తబస్టాండ్ వద్ద.ఏర్పాటు చేసిన కృష్ణుడి విగ్రహాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొల్లు శ్రీనివాస్ రెడ్డి. ముసల్ రెడ్డి. బొమ్మ మోహన్. రామాంజనేయులు.శివ. మరియుప్రబోధానంద సేవ సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది....

## రోడ్డు కిరువైపులా కంపచెట్లు తొలగింపు



**పామిడి రూరల్( సూర్య వాస్తవం):** సోమవారం నాడు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు. పామిడి టిడిపి నాయకుడు ఆర్.ఆర్ రమేష్ సొంత నిధులతో జేసీబీ పంపించి పామిడి మండలం అనుంపల్లి గ్రామం నుండి దేవరపల్లి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు వ్యాపించి రోడ్డు మీదకు వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున గ్రామస్తుల విన్నపం మేరకు ఆర్ ఆర్ రమేష్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను జెసిబి పంపించి తొలగించడం జరిగింది..ఈ కార్యక్రమం లో వరిమడుగు రామాంజనేయులు, వడ్డే రామాంజనేయులు, ఆవుల ఓబులేసు, భాస్కర్ యాదవ్, వడ్డే నారాయణ తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం ఎంపీ



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు అనంతపురం నగర ట్రాఫిక్ సమస్యల గురించి చర్చించి ట్రాఫిక్ సిబ్బందిని పెంచమని కోరారు. జిల్లా లో శాంతి భద్రతల గురించి, పలు అంశాలపై వారు చర్చించారు.

## దొంగతనాల నియంత్రణపై చర్యలు

### అనంతపురం నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** దొంగతనాల నియంత్రణపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ ను సోమవారం ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ పోలీసు స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ ను చూసి అక్కడ విధులు ఎలా నిర్వర్తిస్తున్నారు, బాధలతో వచ్చే ప్రజల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో సిబ్బందితో మాట్లాడి కనుగొన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఛేంబర్, లాకప్ గది, రైటర్ గది, క్రైం చార్టులను నిశితంగా చూశారు. పోలీసు స్టేషన్ లో తాజాగా నమోదైన క్రైం నంబర్... స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఛీటింగులు, దొంగతనాలు, అత్తారింటీ వేదింపులు, సింపుల్ హర్ట్, డ్రంకన్ డ్రైవ్, న్యూసెన్స్ కేసులు గురించి సి.ఐ కనుమూరి సాయినాథ్ జిల్లా ఎస్పీకి వివరించారు. ఈ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ప్రముఖుల భద్రతను సమీక్ష చేశారు. రౌడీషీటర్లు, తదితర చెడునడత కల్గిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాలలోని సమస్యలపై ఆరా తీశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో తరుచూ నమోదవుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోను రాజీపడకూడదన్నారు. మహిళలపై జరిగే నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , ఓటిపి ఫ్రాడ్స్ , బహుమతుల పేరున జరిగే ఆన్లైన్ మోసాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి సారించాలి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలి. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు విజిబుల్ పోలీసింగ్ వల్ల మెరుగుపడుతాయన్నారు. పోలీసు స్టేషన్ లకు వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలి. పోలీసు స్టేషన్ కు వచ్చి వెళ్లిన ప్రతీ పౌరుడు సంతోషంగా సంతృప్తితో వెళ్లేలా చర్యలు ఉండాలన్నారు. ప్రాపర్టీ అఫెన్సెస్ జరుగకుండా నిఘా వేయాలన్నారు. రాత్రి వేళ నైట్ బీట్లు ముమ్మరం చేయాలన్నారు. బ్లూకోల్ట్ , రక్షక్ లు బాగా తిప్పాలి. సిసికెమేరాలు అన్నిచోట్ల పనిచేసేలా చూసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలలో నాల్గవ పట్టణ సి.ఐ కనుమూరి సాయినాథ్, ఎస్సై నాగమధు, సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లాలో రాత్రి వేళ గస్తీలు పెంచండి

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం ):** జిల్లాలో రాత్రి వేళ గస్తీలు పెంచి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. ఈనేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో ... పోలీసులు అప్రమత్తమై ఏటిఎం సెంటర్లు, బ్యాంకుల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకులకు చెందిన ఏటిఎం సెంటర్ల జాబితా సిద్ధం చేసి ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. ఏటిఎం ల వద్ద సెక్యురిటీ గార్డులు, సిసి కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సంబంధిత పోలీసుల పర్యవేక్షణ తథ్యంగా భావించి ఆదిశగా చర్యలు చేపట్టారు. ఎస్సైలు, సి.ఐ లే కాకుండా డీఎస్పీలు సైతం రంగంలోకి దిగి అర్ధరాత్రి వేళ తనిఖీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా రాత్రివేళ గస్తీలు పెంచారు. ఏటిఎం సెంటర్లు, బ్యాంకుల వద్ద భద్రతను పటిష్టం చేశారు. ఆయా పోలీసు అధికారులు, సిబ్బంది తమ పరిధుల్లో ఉన్న ఏటిఎం కేంద్రాలు, బ్యాంకులను సందర్శించి కాపాలాగా ఉన్న సెక్యూరిటీ గార్డులు, బందోబస్తులో ఉన్న పోలీసులు అప్రమత్తంగా ఉన్నారో లేదో సరి చూసుకుంటున్నారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళ వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతీ వాహనాన్ని చెక్ చేసి ఎక్కడి నుంచీ వస్తోంది, ఎక్కడికి వెళ్తోంది, ఏమి రవాణా/సరఫరా చేస్తున్నారో ఆరా తీస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండీ జిల్లా మీదుగా వచ్చి వెళ్లే వాహనాలను మరింత లోతుగా చెక్ చేస్తున్నారు. అర్ధరాత్రి వేళ సంచరించే అనుమానితులను విచారించి పంపుతున్నారు.



### జాతీయ ఓబీసీ న్యాయవాదుల సమ్మేళనం
## విజయవంతం



**అనంతపురం-సూర్య వాస్తవం:** హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం నందు ఓబీసీ న్యాయవాదుల జాతీయ సమ్మేళనం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధానంగా భారతదేశంలో కులగణన చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ న్యాయవాదుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ సాకే నరేష్ మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా బీసీలందరూ ఐక్యం అయి మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలంగాణాగౌరవ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ , డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మాజీ అడ్వకేట్ జనరల్ బండా శివానంద ప్రసాద్, ప్రొఫెసర్ సింహాద్రి మరియు బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, వర్ధన్నపేట ఎంఎల్ఏ నాగరాజు, బీసీ కమిషన్ ఛైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి శాంసన్ మరియు న్యాయవాది రంగనాయకులు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**హిందూపురం టౌన్- సూర్య వాస్తవం:** హిందూపూర్ పట్టణంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయంలో వేదమంత్రాలతో శ్రీకృష్ణుడు సత్యభామ రుక్మిణి మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరంశ్రీకృష్ణుడు రుక్మిణి సత్యభామల ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల పూలంకరణ గావించి మేళ తాళాలతో స్వామివారిని ఆలయం నుండి రథోత్సవం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి రథోత్సవం పై అధిరోహించారు. వేదమంత్రాలతో పూజలు గావించి ఆశేష భక్తుల నడుమ గోవిందా గోవిందా అనే నామస్మరణంతో బ్రహ్మరథోత్సవాన్ని ఊరేగించారు, బ్రహ్మరథోత్సవ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని స్వామివారికి పూజలు గావించి రథోత్సవ వేడుకలు తిలకించి తమ భక్తిని చాటుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు

## బదిలీల్లో అర్హులకు న్యాయం చేయండి



**అనంతపురం (సూర్య వాస్తవం):** పంచాయితే రాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ బాలు నాయక్ ను ఆ శాఖ ఇంజినీర్ల అసోసియేషన్ ఉమ్మడి అనంతపురం జిల్లా గౌరవాధ్యక్షుడు రాచంరెడ్డి భాస్కర్ రెడ్డి అనంతపురం జిల్లా అధ్యక్షుడు డీఎల్ మురళీ, కోశాధికారి పాండురంగారెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మీనారాయణ, డీఈఈ భరత్ ప్రకాశ్ రెడ్డి సోమవారం మాసినేని గ్రాండ్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలసి బొకే అందించారు. ఉద్యోగుల బదిలీ కౌన్సెలింగ్ లో అర్హులకు న్యాయం చేయాలని విన్నవించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని సడలించింది. ఈ నెల 31లోగా బదిలీలు పూర్తి చేయాలని సర్కార్ ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాయలసీమలోని కడప, అన్నమయ్య, చిత్తూరు, బాలాజీ, శ్రీ సత్యసాయి, అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు చెందిన పీఆర్ ఉద్యోగులకు అనంతపురంలో సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ.ఎన్. సీ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ కొనసాగింది. అంతకు ముందు మాసినేని గ్రాండ్ లో ఈ.ఎన్. సీని అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. ఎస్.ఈ కార్యాలయంతో పాటు సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఏళ్ల తరబడి పాతుకుపోయిన వారిని మండలాలకు బదిలీ చేసి, మండలాల్లో పని చేసే వారిని ఎస్.ఈ కార్యాలయంతో పాటు సబ్ డివిజన్లకు బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వికలాంగులు, మహిళలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

# ఎండిపోతున్న పసుపు, ఉల్లి

**- ఎండాకాలాన్ని తలపిస్తున్న ఉష్ణోగ్రత**

**- వర్షం కోసం రైతన్న ఎదురుచూపు**



**దువ్వూరు-సూర్య వాస్తవం :** ఎండకాలాన్ని తలపిస్తున్న ఉష్ణోగ్రతలతో రైతులు సాగు చేసిన పసుపు పంటలు , ఉల్లి పంటలు ,ఎండ బెట్టతో ఎండిపోతున్నాయి . దువ్వూరు మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు సాగుచేసిన పసుపు, ఉల్లి పంటలు ఎండవేడిమికి వేసిన పంటలు దెబ్బతింటున్నాయి. రైతులు పసుపు పంట ఇత్తనము వేసి2 నెలలు కావస్తుంది. అలాగే పెద్ద బళ్ళారి ఉల్లి పంట 50 నుంచి 60 రోజుల లోపల పంటలు సాగు చేశారు.అధిక ఉష్ణోగ్రతలతో పంట ఆకులు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని దువ్వూరు, రామాపురం, మీర్జాకాన్ పల్లె, కటికపల్లె, గుడిపాడు, మనేరాంపల్లె, గొల్లపల్లె ,చల్లబసాయపల్లె ,పెద్ద సింగనపల్లె, మదిరేపల్లె, బాలాయపల్లె ,నీలాపురం ,దాసరిపల్లె, రామ్ సాయినగర్, మూడిండ్లపల్లె, పెద్ద జొన్నవరం, జిల్లెల్ల, కానగూడూరు, కృష్ణం పల్లె, బయనపల్లె తదితర ప్రాంతంలో పసుపు పంట, పెద్ద బళ్ళారి ఉల్లి పంటలను రైతులు సాగు చేశారు. ఆకులు ఎండిపోతున్న విషయాన్ని మైదుకూరు ఆర్టికల్చర్ అధికారి రామకృష్ణ, వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, డాక్టర్ ఎం బాలకృష్ణ,డాక్టర్ శ్రీవిద్యారాణి ల దృష్టికి రైతులు తీసుకెళ్లారు. వారు రైతులకు ఈ విధంగా సూచించారు.నివారణ చర్యలు, పసుపు ఆకులు,ఉల్లి ఆకులు ఎండిపోవడంపై ఉద్యాన అధికారి రామకృష్ణ,కెవికె శాస్త్రవేత్త డాక్టర్ ఎం బాలకృష్ణ, శాస్త్రవేత్త డాక్టర్ శ్రీవిద్యారాణి లునివారణ చర్యలు సూచించారు. రైతులు ఈ విధంగా సూచనలు పాటించాలనితెలిపారు. ఉద్యానవన పంటలైన పసుపు, ఉల్లి, నిమ్మ తోటలు,ఎండబెట్ట నివారణ కోసం నానో యూరియా 2.5 మిల్లీలీటర్ లేదా 19.19.19. 10 గ్రాముల లేదా బైయోజైమ్ 1 మిల్లీలీటర్ ను ఒక లీటర్ నీటికి, బావిస్టాన్ 1 గ్రాము లేదా కవచ్ 2 గ్రాములుతో కలిపి 15 రోజుల్లో రెండు సార్లు షిచికారీ చేసుకోవాలి. అలాగే ఎండ బెట్టకు గురికాకుండా వారం రోజుల్లో రెండు సార్లు నీటి తడులు ఇవ్వడం వలన బెట్టను నివారించవచ్చని వివరించారు. అయితే రైతన్నలు వర్షం కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. వర్షం వస్తే భూమి చల్లబడుతుందని, అప్పుడు పంటలు బాగా పుష్కలంగా ఉంటాయని రైతన్నలు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు.



---

## ఘనంగా భూమిరెడ్డి రవికళ్యాణ్‌కు సన్మానం



**మైదుకూరు-సూర్య వాస్తవం:** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ,తెలుగు ఉపాధ్యాయుడు భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు గిడుగు జాతీయ సాహిత్య సేవా రంగ పురస్కారం రావడం ఈ ప్రాంతానికి అత్యంత గర్వకారణం అనికాలజ్ఞానకర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో ఇంకాఎన్నెన్నోపొందాలనిఅత్యున్నత స్థాయికి రావాలని బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు అభినందించడం జరిగింది.గిడుగు జాతీయ పురస్కారం రావడం తెలిసి మైదుకూరు బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకుల మధ్య భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు ఆహ్వానం పలికి బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్,మాచనూరుసుబ్బరాయుడు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు,బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. రవి కళ్యాణ్ సేవా రంగం, కళారంగం, జర్నలిజం తదితర రంగాలలో ఆయన చేసిన కృషికి గాను గిడుగు అవార్డు వరించడం అత్యంత సంతోషకరదాయకమని హర్షం వ్యక్తం చేశారు. భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు ఇంకెన్నెన్నో అవార్డులు రావాలని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ జి. రాజమోహన్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘునాథ రెడ్డి, జిల్లా కార్యదర్శి వై భార్గవ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు రామకృష్ణ, శ్రీధర్ బాబు, నరేష్ బాబు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో మళ్లీ మొదలైన అలజడి

**- సబ్ కలెక్టరేట్ ఫైళ్ల దగ్ధం కేసులో విచారణ**

**- నేరస్తుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు**





**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** మదనపల్లె సబ్ కలెక్టరేట్లో ఫైళ్ల దగ్ధం కేసు మరుగున పడింది అనుకుంటున్న తరుణంలో సోమవారం సిఐడి అధికారులు రంగంలోకి దిగడంతో మళ్లీ అలజడి మొదలైంది. సబ్ కలెక్టరేట్లో అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, సిఐడి డిఎస్పీ వేణుగోపాల్, మదనపల్లె డిఎస్పి కొండయ్య నాయుడు, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు.. సోమవారం రాత్రి నిమ్మనపల్లి వీఆర్ఏ రమణయ్యతో పాటు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గౌతమ్ తేజ్ లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసు మళ్లీ తోడి ఎక్కడ తమ గొంతుకు ఉరి బిగిస్తారోనని ఫైళ్ల దగ్ధం కేసులో ఉన్న నిందితులతో పాటు ఆ కేసులో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురి నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సిఐడి రంగంలోకి దిగితే ఫైళ్ల దగ్ధం కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని స్థానికులు సైతం చెబుతున్నారు. కాగా ఈరోజు 11:30 గంటలకు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయానికి సిఐడి చీఫ్, అడిషనల్ డీజీ రవిశంకర్ ఐఎన్ఆర్ కూడా వస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. మరుగున పడిపోయిందనుకున్న కేసు తిరిగి లోడుతుండడంతో ఒక్కొక్కరే బాగోతాలు బయటపడి ఉన్నాయి. ఇప్పటికే రెండు లక్షల పదహారువేల ఎకరాలు ఫ్రీ హోల్డ్ జిల్లాలో అయ్యాయని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియానే నేరుగా ప్రకటించిన విషయం తెలిసిందే.. ఇప్పటివరకు ఈ కేసులో మదనపల్లె పాత ఆర్డిఓ లు మురళి, హరి ప్రసాద్, మదనపల్లి మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాష, రైస్ మిల్ మాధవరెడ్డి, రిటైర్డ్ పోస్టల్ రమణారెడ్డిలతో పాటు మరికొందరు పై కేసులు నమోదు కావడం పాఠకులకు తెలిసిందే.

## అభాగ్యుల జీవితాల్లో

# వెలుగు నింపిన మదర్ థెరిసా



**కడప-సూర్య వాస్తవం ప్రతినిధి:** కలకత్తా మురికివాడల్లో ఎందరో అభాగ్యుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నతమైన వ్యక్తి మదర్ థెరిసా అని కడప మాజీ డిప్యూటీ మేయర్,టిడిపి నేత అరిపుల్ల కొనియాడారు. కడపలో మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని కడప మాజీ డిప్యూటీ మేయర్,టిడిపి నేత అరిపుల్ల కార్యాలయంలో మదర్ థెరిసా చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మదర్ థెరిసా తోటి వారికీ సహాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసి, కష్టాల్లో ఉన్నవారికి వెతికి మరి సహాయం అందించిన వారిగా, అమ్మగా మారిందన్నారు. మంచి గుణం, మానవత్వం, మానవత్వం,సహాయ గుణం, దయ గుణాన్ని ప్రతి మనిషి అలవార్చుకోవాలన్నారు. 1910 అగస్ట్ 26వ తేది యుగస్లేవియాలో జన్మించారన్నారు. మదర్ థెరిసా అసలు పేరు ఆగ్నేస్ గోన్నా బోజాక్ష్యు అన్నారు. మదర్ థెరిసా తండ్రి కూడా ఇతరులకు సేవ కార్యక్రమాలు చేయడంలో ముందు ఉండేవారని, అనాథల కోసం లెట్నీ కాలో అయన స్థాపించిన ఓ ఆశ్రయం ఇప్పటికి కూడా నడుస్తుందన్నారు. తన తండ్రి అనారోగ్యంతో మృతి చెందిన బాధన మదర్ దేరిసా చూసి తీవ్ర ఆవేదనకు గురైందన్నారు. 12ఏళ్ల వయసులోనే మదర్ దేరిసా సేవకు అంకితమై, తన 18 ఏటా సిస్టర్స్ ఆఫ్ లొరేటో సంఘంలో చేరిందన్నారు. మదర్ దేరిసా ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి, మానవ సేవకు శ్రీకారం చుట్టరన్నారు. మదర్ దేరిసా అనాథల కోసం మోతిజిల్ అనే పాఠశాలను ఏర్పాటు చేసి వారి పోషణకు తగిన నిధులు లేకపోవడంటో కలకత్తా వీధుల్లో జోలేపట్టి కడుపు నింపారన్నారు. మదర్ దేరిసా చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఎంతోమంది ముందుకు వచ్చి సహాయంగా నిలిచారన్నారు. సహాయం రావడనతో మదర్ దేరిసా మిషనరి ఆఫ్ చారిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ సంస్థ ద్వారా మదర్ దేరిసా ఎంతోమంది వృద్ధులకు, అభాగ్యులకు, పేదలకు, రోగులకు సేవలు అందించారన్నారు అనేక అనాథ శరణాలయాలు, ధర్మశాలలు, హెచ్ఐవి, కుష్టి, వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి నివాసాన్ని చేకూర్చారన్నారు. అబ్దుల్లా, తమిమ్ గౌస్ పీర్, సుబ్బారాయుడు, బాబ్జీ, రమణమూర్తి పాల్గొన్నారు.

# మోడీ పథకాలు ముందుకు తీసుకెళ్లాలి

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు**



**మైదుకూరు-సూర్య వాస్తవం:** భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు బిజెపి కార్యాలయంలో మండల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడానికి బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు,బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పథకాలు ఆశయాలను ఎందుకు తీసుకపోవడంలో మన అందరి బాధ్యత ఎంతో ముఖ్యమని దేశవ్యాప్తంగా 18 కోట్ల సభ్యత్వ నమోదు విజయవంతం కాబోతుందని సెప్టెంబర్ 1 నుండి 25వ తేదీ వరకు దేశవ్యాప్తంగా సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించబడుతుందని సెప్టెంబర్ 1వ తేదీ జాతీయస్థాయిలో బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ మొదటిగా ప్రారంభిస్తారని రెండవ తేదీ రాష్ట్ర వ్యాప్త స్థాయిలో మూడో తేదీ జిల్లా స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా కొనసాగించబడుతుందని ఫోన్8800002024 కాల్ ద్వారా బిజెపిలో సభ్యత్వ నమోదు పొందవచ్చునని మిస్డ్ కాల్ ద్వారా యువర్ కోడ్ స్కాన్ ద్వారా వెబ్సైట్ నమోదు యాప్ ద్వారా కూడా సభ్యత్వ నమోదు చేసుకొని ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలు ముందుకు తీసుకువెళ్లాలని కార్యకర్త స్థాయి నుండి జాతీయస్థాయి నాయకుడు వరకు సభ్యత్వ నమోదు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పథకాలతో దేశం జాతీయ స్థాయిలో అభివృద్ధి పథంలో నడుస్తుందని, కేంద్ర ఉచిత విద్యలో భాగంగా సర్వ శిక్ష అభియాన్ తో స్కూల్ అభివృద్ధి, పౌష్టికి ఆహారము అన్ని కూడా కేంద్ర ప్రభుత్వనిధులతో కొనసాగించబడుతుందని, ఆయుష్మాన్ భారత్ నిధులు కింద ప్రతి వ్యక్తికి ఐదు లక్షలు ఆరోగ్యంపై కేంద్రం ఇస్తున్న ఉచిత, విద్యలో భాగంగా ఫీజు రివర్స్మెంట్, జల యజ్ఞం పూర్తిగా కేంద్రం భరిస్తుందని ,డ్వాక్రా సంఘాల కేంద్ర ప్రభుత్వ సహాయంతో నడుస్తున్నాయని, భారతదేశ ప్రజల కోసం 194 సంక్షేమ పథకాలు ఇచ్చిన మన ప్రధాని నరేంద్ర మోడీ దేశ భద్రతా బలగాలతో పాటు దేశ రక్షణలో మోడీ చొరవ పాలన అత్యద్భుతంగా ఉందని మైదుకూరు నియోజకవర్గం లో గతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేయడం జరిగిందని ఇప్పుడు కూడా ప్రజలకు మోడీ పాలన పథకాలను తెలుపుతూ సభ్యత్వా కార్యక్రమాన్ని ఘనవిజయంగా విజయవంతం చేస్తావని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ జి. రాజమోహన్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘునాథ రెడ్డి, జిల్లా కార్యదర్శి వై భార్గవ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు రామకృష్ణ, శ్రీధర్ బాబు, నరేష్ బాబు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిడుగు రామమూర్తి కృషి చిరస్మరణీయం



**మైదుకూరు-సూర్య వాస్తవం:** తెలుగు భాషా దినోత్సవం మరియు గిడుగు వెంకటరామమూర్తి జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయఉపాధ్యాయ పండిత పరిషత్తు కడప జిల్లా శాఖ నేడు కడపనగరంలోని సి. పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో పండిత పరిషత్తు రాష్ట్ర కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన ఒకప్రత్యేకకార్యక్రమాన్ని నిర్వహించింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రచయితలసంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ నేడు తెలుగు భాష అనేక సవాళ్లుఎదుర్కొంటున్నదని, వాటన్నింటినీ అధిగమించడానికి అందరం కృషి చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యవహారిక భాష అమలు కోసం గిడుగు రామమూర్తి చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన వారసులమైన మనంతెలుగు భాషా అభ్యున్నతికి కృషి చేయాలని మూలమల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో తెలుగు భాషా సామర్థ్యాల పెంపునకు తెలుగు ఉపాధ్యాయులు కృషి చేయాలని, తద్వారా భాషా సంస్కృతులను కాపాడాలని, విద్యార్థుల్లోని తెలుగు భాషకు సంబంధించిన నైపుణ్యాలను తెలుగు ఉపాధ్యాయులు గుర్తించి వాటికి మెరుగులు దిద్దాలని మూల మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పద్మనాభయ్య మాట్లాడుతూ గిడుగు రామమూర్తి జయంతి అయిన ఆగస్టు 29వ తేదీని తెలుగు భాషా దినోత్సవం గా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం 2011లో నిర్ణయించిందని, 2013 నుండి ప్రతి ఏటా ఆగస్టు 29 నాడు తెలుగు భాషా దినోత్సవం గా నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షులు నరసింహారెడ్డి మాట్లాడుతూ దేశీయ భాషల పరిరక్షణే ధ్యేయంగా 1927లో స్థాపించబడిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు ప్రతి ఏటా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల మమకారాన్ని, పట్టును పెంపొందించేందుకు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహిస్తోందని తెలిపారు. అందులో భాగంగా 2024 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో తెలుగు సబ్జెక్టు నందు వందకు వంద మార్కులు సాధించారనిపాఠ్యపుస్తక రచయిత పైడి నాగసుబ్బయ్య మాట్లాడుతూ నేటి తెలుగుపాఠ్యపుస్తకాల్లో వచ్చిన మార్పులు, విద్యార్థుల్లో భాష, వ్యాకరణాల సామర్థ్యాల పెంపునకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. అనంతరం పదవ తరగతిలోవందకు వంద మార్కులు సాధింపజేసిన ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 20 మంది తెలుగు ఉపాధ్యాయులను సత్కరించారు. తెలుగు భాష, సాహిత్య,వ్యాకరణాంశాల వ్యాప్తికి మరియు ఉపాధ్యాయుల సందేహాల నివృత్తికి కృషి చేస్తున్న పైడి నాగసుబ్బయ్య, గంగనపల్లి వెంకటరమణ గార్లను కూడా ఈసందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గంగిరెడ్డి, రమణయ్య, వరప్రసాద్ రెడ్డి, రమణమూర్తి, ఖాదర్ బాషా, జిలాని, అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి, మైనుద్దీన్, పూర్వ బాధ్యులు పర్వతుల్లా, వెంకటేశ్వరాచారి, జిల్లా బాధ్యులు విజయగోపాలుడు, రామారావు, రామకృష్ణారెడ్డి, పెద్ద ఎత్తున పండితులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**దువ్వూరు-సూర్య వాస్తవం :** దువ్వూరు మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరు లోని క్రిష్ణాలయంలో ఉదయం భక్తులు పూజలు నిర్వహించారు. గ్రామాలలో చిన్నారులను శ్రీకృష్ణుని వేషంలో, గోపిక వేషంలలో అలంకరించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూశ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం, "మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మ తీసుకోవడం జరిగిందని శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించినవాడు మోక్షం లోనికి పోతాడు అని దైవ సేవకులు పేర్కొన్నారు. భగవద్గీత జ్ఞానంనకు వ్యతిరేకంగా జీవించినవాడు అజ్ఞానిగా ఉండి అమావాస్య చీకటి పోతాడు, అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం. అందుకే దేవుడు అష్టమి నే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది. (జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా దేవుడే ఉన్నాడు అని మనం తెలుసుకోవాలని పండితులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో చిన్నపిల్లలకు చిన్ని కృష్ణుని, గోపిక వేషాలు వేశారు.



### ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**చెన్నూరు-సూర్య వాస్తవం, ఆగస్టు, 26:** మండల కేంద్రమైన చెన్నూరులో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని చెన్నూరు ప్రధాన రామాలయంలోని రాధాకృష్ణ మందిరం. చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో పాండురంగ స్వామి మందిరంలో చెన్నూరు నాగల కట్ట వీధిలో ఇస్కాన్ మందిరంలో చెన్నూరు మండలం కొండపేట గ్రామంలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఇస్కాన్ భక్తులు. మహిళలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆంజనేయ స్వామి ఆలయం లో వెలసిన శ్రీ పాండురంగ స్వామి కి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు ప్రధాన రామాలయంలో రాధాకృష్ణ మందిరంలో రాధాకృష్ణులకు తెల్లవారుజామున ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు ప్రజలకు దర్శనం ఇచ్చారు. శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని గోపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చెన్నూరు నాగలకట్ట వీధిలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో ఇస్కాన్ భక్తులు ప్రజలు ప్రత్యేక భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చెన్నూరు మండలం కొండపేట గ్రామంలో వెలసిన ఇస్కాన్ భజన మందిరంలో తెల్లవారుజామున ఐదు గంటల నుంచి హరే కృష్ణ హరే కృష్ణ భజనలు నిర్వహించారు. ఇక్కడ శ్రీ కృష్ణ బలరాములు ను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భజన మందిరం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

### కనుల పండువుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**వీరబల్లి-సూర్య వాస్తవం:** శ్రీకృష్ణాష్టమి వేడుకలు సందర్భంగా సోమవారం స్థానిక షిర్డీసాయి మందిరంలో మరియు హరిహర రాధు ల ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువుగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు విరివిగా పాల్గొని విశేష పూజలు చేశారు. గోకుల కృష్ణునికి తనివితీరా గీతాలాపణలు చేసి తరించారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు మల్లేష్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మధు సూధన్ రెడ్డి, ఎర్రిస్వామి, నాగమల్ రెడ్డి, విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్‌తో అనేక ప్రయోజనాలు



**దువ్వూరు-సూర్య వాస్తవం :** స్మార్ట్ మీటర్ లతో వినియోగదారులకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని మైదుకూరు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ భరణి కృష్ణ తెలిపారు. మైదుకూరు విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలో మొట్టమొదటిసారిగా సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, సచివాలయం1, సహకార సొసైటీ లకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరణి కృష్ణ ,అసిస్టెంట్ డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాసులురెడ్డి లఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను బిగించారు.ఈ సందర్భంగా భరణి కృష్ణ, శ్రీనివాసరెడ్డి లు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ వల్ల వినియోగదారులకు,ఏ సమయంలో ఎంత విద్యుత్ను వినియోగిస్తున్నామనేది ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా తెలుసుకునే సదుపాయం ఉంటుందన్నారు.ఎక్కడ విద్యుత్ను వృథా చేస్తున్నారో అనేది కూడా తెలుసుకునే అవకాశం ఉందన్నారు.గృహ విద్యుత్ ఉపకరణాలు పాడైనప్పుడు అవి విద్యుత్ను అధికంగా తీసుకుంటా యన్నారు.విద్యుత్ బిల్లులు అధికంగా వచ్చాయని విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎప్పటికప్పుడు ఆండ్రాయిడ్ ఫోన్ లో యాప్ ద్వారా విద్యుత్ వినియోగం గమనించే వీలుందన్నారు. వినియోగదారుల సౌకర్యార్థం అనేక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. అలాగే విద్యుత్ చౌర్యాన్ని కూడా అరికట్టవచ్చునని వారు సూచించారు.రెండో విడతలో 500 యూనిట్ విద్యుత్ వాడుతున్న గృహాలు, వాణిజ్యాలు తదితర వాటికి స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో దువ్వూరు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి.వీరారెడ్డి, ఆదానిసంస్థ జేఈ ఏవి సురేంద్ర, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ శేషయ్య, లైన్మెన్ నాయబ్ రసూల్, ఏఎల్ఎం నరసింహులు, జేఎల్ఎం శివరాం, ఆదాని సంస్థ సిబ్బంది విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందూ-ముస్లింలు అన్నదమ్ముల్లా ఉండాలి

### - శాంతి కమిటీ సమావేశంలో సీఐ పురుషోత్తంరాజు



**చెన్నూరు-సూర్య వాస్తవం:** చెన్నూరు పాత బస్టాండు సమీపం లో వెలసిన శ్రీ లలితాంబిక సమేత నాగేశ్వర స్వామి ఆలయం నందు జరగబోయే ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హిందూ ముస్లిం పెద్దలు తగు జాగ్రత్తలు పాటించాలని సీఐ పురుషోత్తమ రాజు తెలిపారు. సోమవారం ఉదయం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో హిందూ- ముస్లిం పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాంతి కమిటీ పెద్దలతో సిఐ మాట్లాడుతూ, శ్రీ లలితాంబిక సమేత నాగేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించబోయే ధ్వజస్తంభ మహోత్సవంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఇరువు వర్గాల పెద్దలు సమన్వయంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే ఇరు వర్గాల లోని పిల్లలు ఎవరైనా ఏదైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే అలాంటి వారిని గ్రామ పెద్దలైన తమరు పెద్దవారిగా తమ పిల్లలను తమరి వారించి పంపించాలని తెలియజేశారు. చెన్నూరు మండలం పచ్చని పాడి, పంటలకు పేరుగాంచినదని అందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ అన్యోన్యంగా జీవించేవారని తెలిపారు. శివాలయం, మసీదు ఎదురు ఎదురుగా ఉన్న కారణంగా ఇరు వర్గాల పెద్దలు ఎవరికి ఎలాంటి సమస్యలు రాకుండా సమన్వయంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన తెలిపారు. అలా కాకుండా ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, ముదిరెడ్డి రవి రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, అన్వర్ భాష, షబ్బీర్, మునీర్ అహ్మద్, వారిష్, జుమన్, హస్రత్, గ్రామ పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



**రైల్వే కోడూరు-సూర్య వాస్తవం:** రైల్వే కోడూరు మండలంలోని రాజనగర్ సమీపంలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయమునందు సోమవారం ఘనంగా కృష్ణాష్టమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం తెల్లవారుజామునుండే భక్తులు విరివిగా పాల్గొని దేవాలయంలో కళ్యాణంను నిర్వహించారు. ముఖ్యంగా ఆలయ కమిటీ వారు ఎటువంటి ఆటంకాలు జరగకుండా వచ్చిన భక్తులకు ఏర్పాట్లను చక్కగా రూపొందించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నరసింహులు, బత్తిన గంగయ్య, వెంకటయ్య తో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయము నందు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### శివ కృష్ణ గోశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న తులసి రెడ్డి

వీరపునాయుని పల్లి మండలం,సంగాలపల్లి శివకృష్ణ గోసంరక్షణ శాలలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,గోశాల నిర్వాహకులు కల్లూరు రాజశేఖర్ రెడ్డి,కల్లూరు రఘునాథ రెడ్డి,మూలె జయరామి రెడ్డి,నంద కుమార్ రెడ్డి,మల్లేశ్వర రెడ్డి,అనసూయమ్మ, చంద్రా రెడ్డి ,ఉత్తన్న,వినయ్ ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహా విష్ణువు దశావతారాలలో శ్రీ కృష్ణావతారం 8 వ అవతారమని అన్నారు. ద్వాపర యుగంలో కంసుడు,శిశుపాలుడు తదితర దుష్టులను శిక్షించి ధర్మాన్ని కాపాడేందుకు శ్రీకృష్ణుడు శ్రావణ మాసంలో కృష్ణ పక్షమి అష్టమి నాడు దేవకీ వసుదేవుల పుత్రునిగా జన్మించినాడన్నారు. శ్రీకృష్ణుడు భగవద్గీత అనబడే విజ్ఞాన భాండాగారాన్ని సమాజానికి అందించారన్నారు. కృష్ణ కుచేలుర స్నేహం ఆదర్శం అన్నారు.కృష్ణుని జీవితం లో సగ భాగం గోవులు,గోపాలురు,గోపస్త్రీల చుట్టూ తిరుగుతుందనీ గోమాత సేవ గోపాలుని,గోవిందుని సేవతో సమానమన్నారు. గోమాత ప్రదక్షిణం ముక్కోటి దేవతల ప్రదక్షిణంతో సమానం అన్నారు. ఉట్టి కొట్టుట కార్యక్రమం లో తులసి రెడ్డి పాల్గొన్నారు.విజేతలైన అనసూయమ్మ,చంద్ర కు బహుమతులు ప్రధానం చేసారు.గత అనేక సంవత్సరాలుగా శివకృష్ణ గోశాలను నిర్వహిస్తూ,కృష్ణాష్టమి వేడుకలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న రాజశేఖర్ రెడ్డి దంపతులను తులసి రెడ్డి అభినందించారు.

## సద్భావనకు సంకేతంగా..

# ప్రపంచ మధ్యవర్తిగా భారత్

### -చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు



**చిత్తూరు-సూర్యా వాస్తవం:** సద్భావనకు సంకేతంగానూ, ప్రపంచ మధ్యవర్తిగా భారత్ ఖ్యాతి గడించడం సగర్వంగా ఉందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆచరణాత్మక విదేశాంగ విధానానికి ప్రతిబింబంగా భారతదేశం నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారాయన. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటన ప్రపంచ దృష్టిని ఆకర్షించడంతో పాటు.., దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిందన్నారు. ఉక్రెయిన్‌లో ప్రధాని మోదీ పర్యటించి, ప్రపంచ శాంతికి బాటలు వేయడం పై చిత్తూరు ఎంపీ సోమవారం ఢిల్లీలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్లిష్ట భౌగోళిక రాజకీయ ప్రకృతి దృశ్యాన్ని ఆవిష్కరించిన నేపథ్యంలో ప్రపంచ శాంతి కోసం భారతదేశం తనను తాను ప్రధాన మధ్యవర్తిగాను, న్యాయవాదిగా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించిందన్నారు. గత కొన్ని ఏళ్లుగా భారతదేశం కొనసాగిస్తున్న, దౌత్య ప్రయత్నాలు, ప్రపంచ దృష్టిని ఆకర్షించడంతో పాటు, ఉక్రెయిన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చారిత్రాత్మక పర్యటన, ప్రపంచ వేదిక పై దేశానికి పెరుగుతున్న ఆదరణ ఎనలేనిదన్నారు. . 1991లో సోవియట్ యూనియన్ నుండి స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఒక భారత ప్రధాని ఉక్రెయిన్‌లో అడుగు పెట్టడం ఇదే మొదటిసారని చెప్పిన దగ్గుమళ్ళ ప్రసాదరావు.. ది న్యూయార్క్ టైమ్స్ నుండి లే మోండే వరకు ప్రపంచ మీడియా ఈ ముఖ్యమైన సంఘటనను కొనియాడిందని తెలిపారు. భారతదేశం సూక్ష్మ విధానాన్ని హైలైట్ చేసిందని చెప్పారు. అంతర్జాతీయ సంబంధాలు, ముఖ్యంగా కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య. పెరుగుతున్న ప్రపంచ శక్తిగా, భారతదేశం దౌత్య విన్యాసాలు శాంతి, స్థిరత్వానికి నిబద్ధతతో వ్యూహాత్మక ప్రయోజనాలను సమతుల్యం చేయాలనే.., దాని ఆకాంక్షను ప్రతిబింబిస్తాయన్నారు.

అంతర్జాతీయ సంఘర్షణలలో మధ్యవర్తిగా దాని అభివృద్ధి చెందుతున్న పాత్రను నొక్కిచెప్పాయన్నారు. రష్యా , ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న వివాదం ప్రపంచవ్యాప్తంగా దేశాల దృష్టిని ఆకర్షించడంతో ఉక్రెయిన్ పర్యటన అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రత్యేకించి కీలకమైన చర్చకు దారి తీసిందన్నారు. పోరాడుతున్న రెండు దేశాలతో తన దేశ సంబంధాలను మోదీ జాగ్రత్తగా సమతుల్యం చేశారని వివరించారు. రష్యా , ఉక్రెయిన్ రెండింటితోనూ శాంతి చర్చల కోసం వాదిస్తూ సుహృద్భావ సంబంధాలను కొనసాగించే భారతదేశం.., వ్యూహాత్మక బ్యాలెన్సింగ్ చర్యను నొక్కి చెబుతోందన్నారు. మొదటి నుంచి భారతదేశం శాంతి పై కేంద్రీకృతమై ఉందని ప్రధాని మోడీ నొక్కిచెప్పారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతదేశం సమతుల్య విధానం అంతర్జాతీయంగా ప్రశంసలతో పాటు, విమర్శలను కూడా ఎదుర్కోవాల్సి వచ్చిం దన్నారు.

భారతదేశ దౌత్య ప్రయత్నాలు ప్రపంచ వేదికపై దాని విలువలను ప్రదర్శించే లక్ష్యంతో కూడా ఉన్నాయన్నారు. శాంతి, సంభాషణలకు తన నిబద్ధతను నొక్కి చెప్పడం ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలలో నైతిక నాయకుడిగా తనను తాను నిలబెట్టుకుంటుందని ఆయన తెలియజేశారు.

# 28న విజయవాడలో రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




**చిత్తూరు, సూర్య వాస్తవం:** విజయవాడలో ఆగస్టు 28 న సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగే భూ బాధితుల రాష్ట్రవ్యాప్త సదస్సును జయప్రదం కాంక్షిస్తూ సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కొంతమంది అనుభవంలో ఉన్న భూములను, ప్రభుత్వ భూములను కొంతమంది దౌర్జన్యం గాను అధికార పార్టీ అండతో కబ్జా చేయడం ఆక్రమించుకోవడం జరిగింది. భూ బాధితులు ఎవరికి చెప్పుకోలేక కుమిలిపోతూ ఇబ్బందులకు గురి అవుతున్నా సందర్భంలో భారత కమ్యూనిస్టు పార్టీగా సిపిఐ భూ బాధితుల బాధలను అర్థం చేసుకొని ఆగస్టు 28వ తారీఖున విజయవాడ నగరంలో భూ బాధితుల రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నది సదస్సులో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి కార్యదర్శి కె .రామకృష్ణ మాజీ శాసనసభ్యులు భూ బాధితుల వద్ద అర్జీలు స్వీకరించి ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అందులో భాగంగా మన చిత్తూరు జిల్లాలో భూ బాధితులు అర్జీలు ఇచ్చి సమస్యలను పరిష్కరించు కోవడానికి విజయవాడకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మణి, గోపీనాథ్, ఆరుముగం రెడ్డి, దాసరి చంద్ర, విజయ్ కుమార్, సత్యమూర్తి, రఘు, బాలాజీ రావు, జయలక్ష్మి, విజయ గౌరీ, జమీలబి, రమాదేవి, కుమారి, లత రెడ్డి, కోమల, గోవిందస్వామి, రవి, రమేష్ బాబు, విజయ చందర్, పాల్గొన్నారు.

## వేంపల్లి లో కృష్ణాష్టమి వేడుకల్లో తులసిరెడ్డి



**వేంపల్లి -సూర్య వాస్తవం:** సోమవారం వేంపల్లి లో కృష్ణాష్టమి వేడుకల్లో తులసి రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, వేమా రాజా, మదార్,మాష్,వినయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ శ్రీ మహా విష్ణువు దశావతారాల్లో 8 వ అవతారం కృష్ణావతారం అన్నారు.కంసుడు, శిశు పాలుడు తదితర దుష్టులను సంహరించి ద్వాపర యుగం లో సమాజంలో శాంతిని నెలకొల్పినాడన్నారు. శ్రీకృష్ణుడు భగవద్గీత అనబడే విజ్ఞాన భాండాగారాన్ని సమాజానికి అందించారన్నారు.కృష్ణ కుచేలుర స్నేహం ఆదర్శమని శ్రీకృష్ణుడు ప్రేమ స్వరూపుడు, శాంతి స్వరూపుడు అన్నారు.

## మానవతా మూర్తి మదర్ థెరీసా



**వేంపల్లి -సూర్య వాస్తవం:** మానవ సేవయే మాధవ సేవగా భావించిన మహెూన్నత మానవతా మూర్తి స్వర్గీయ మదర్ థెరిస్సా అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లి లో భారత రత్న,నోబెల్ బహుమతి గ్రహీత స్వర్గీయ మదర్ థెరిస్సా 114 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రార్థించే పెదాల కన్న సేవ చేసే చేతులు మిన్న అని మదర్ థెరిస్సా నిరూపించారని తులసి రెడ్డి అన్నారు. కుష్టు రోగులకు శాంతీనగర్ కాలనీ,బిక్షగాళ్ళకు, దేశ దిమ్మర్లకు ప్రేమ నివాస్,అనాధ శిశువలకు శిశు సదన్ లు నిర్మించి దరిద్ర నారాయణులలో,అనాథల్లో భగవంతుని దర్శించిన మదర్ థెరిస్సా జీవితం అందరికేఆదర్శం, అనుసరణీయం అని తులసి రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం,రామ కృష్ణ,బాబు,అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, వినయ్, వేమా రాజా, మదార్, వేమయ్య, నాగ రాజు, మాష్, వెంకటేశు, రవి తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు కార్పొరేషన్లో ఆ అధికారి సెలవు వెనుక ఏమిటా మిస్టరీ




**చిత్తూరు, సూర్య వాస్తవం :** చిత్తూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఓ ఇంజినీర్ దీర్ఘ కాలిక సెలవుపై వెళ్లిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీని వెనుక పెద్ద వ్యవ హారమే నడిచినట్లు కార్పొరేషన్ లో చర్చ నడుస్తోంది. బిల్లుల చెల్లింపుల్లో జాప్యంపై పలువురు కాంట్రాక్టర్లు గతంలో కోర్టును ఆశ్రయించారు. కోర్టు కాంట్రాక్టర్ల వైపు అనుకూలంగా తీర్పు వచ్చింది. కానీ కోర్టు తీర్పుని కార్పొరేషన్ అధికారులు బేఖాతారు చేయడంతో కాంట్రాక్టర్లు మళ్ళీ కోర్టుకి మొరపెట్టుకున్నారు. కోర్టు దిక్కరణ కేసు కార్పొరేషన్ అధికారుల మెడకు చుట్టు కోవడంతో.. కార్పొరేషన్ ఉన్నత అధికారి మిన్నకుండి పోయారు. ఉన్నత అధికారి పట్టించుకోక పోవడంతో ఆ ఇంజినీర్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్ళిపోయినట్లు ఇన్ సైడ్ టాక్. ఇప్పటికే అనేక అవకతవకల వ్యవహారాల్లో నిత్యం విమర్శలు ఎదుర్కొంటున్న చిత్తూరు కార్పొరేషన్ లో తాజా వ్యవహారంలో ఓ మచ్చలా మారింది. అధికారి సెలవు కారణంగా చాలా పనులు పెండింగ్ లో పడ్డాయి. ఈ వ్యవహారం ఎన్ని మలుపులు తిరుగుతుందో చూడాల్సిందే.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు నాయకులు



**చిత్తూరు, సూర్య వాస్తవం :** చిత్తూరు నగరంలోని హై రోడ్డులో వెలసిన సుమారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీకృష్ణ దేవాలయం నందు నిర్వహించిన జన్మాష్టమి వేడుకలుకు హాజరయిన చిత్తూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వసంత్ కుమార్, స్వామి వారిని దర్శించుకున్నారు. మరియు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిత్తూరు నగరంలోని మురుగన్నపల్లి ప్రజల ఆహ్వానం కొరకు చిత్తూరు జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ కాజూర్ బాలాజీ పాల్గొని దేవుని ఆశీసులు పొందినారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ పండుగ వాతావరణం లో శ్రీకృష్ణ జన్మాష్టమిని జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).